క్లుప్తంగా

రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద సిగ్నల్ ఏర్పాటు


ట్రాఫిక్ పోలీసు అధికారులతో మాట్లాడుతున్న అధికారులు, కౌన్సిలర్‌లు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విద్యుత్‌నగర్ నుంచి తెల్లాపూర్‌కు వెళ్లే మార్గంలోని రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యను మున్సిపల్ చైర్‌పర్సన్ లలితాసోమిరెడ్డి ట్రాఫిక్ పోలీసు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ట్రాఫిక్ అధికారులు స్పందించి గురువారం స్థానిక కౌన్సిలర్‌లతో కలసి సమస్యను పరిశీలించి సిగ్నల్ ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఏఎస్‌ఐ విఠల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు లచ్చిరాంనాయక్, బాలాజీ, మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, శ్రీధర్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న హరితహారం


మొక్కలు నాటేందుకు గుంతలు తీస్తున్న కూలీలు

రాయికోడ్(అందోల్): మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో తొమ్మిదో విడత హరితహారంలో భాగంగా లక్ష మొక్కలు నాటే పనులు కొనసాగుతున్నాయి. మండలంలో ఈ ఏడాది 3లక్షల మొక్కలను నాటనున్నట్టు ఈజీఎస్ అధికారులు తెలిపారు. హరితహారంపై ప్రత్యేక దృష్టి సారించి రోజువారీగా నాటిన మొక్కలు, తీసిన గుంతల వివరాలను సేకరిస్తున్నారు.

నైపుణ్యాలపై విద్యార్థుల ప్రదర్శన


ప్రదర్శనలు ఇస్తున్న విద్యార్థినులు

జహీరాబాద్: మండల పరిధిలోని రంజోల్ గ్రామ ప్రభుత్వ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఇటీవల విద్యార్థినులకు ఇచ్చిన శిక్షణలో నేర్చుకున్న అంశాలను గురువారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థినులు ప్లకార్డుల ద్వారా ప్రదర్శించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, శిక్షకులు, శిక్షణ పొందుతున్న విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం చేస్తా


నందీశ్వర్‌గౌడ్‌ను సన్మానిస్తున్న నాయకులు

జిన్నారం(పటాన్‌చెరు): మండల పరిధిలోని బొల్లారం మున్సిపల్ పరిధిలో మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ సందర్భంగా దేవాలయ నిర్వాహకులు గురువారం మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్‌ను కలిసి ఆలయ నిర్మాణానికి ఆర్థికసహాయం చేయాలని కోరగా ఆలయానికి శ్లాబ్ వేయిస్తానని హామీనిచ్చారు. దీంతో నందీశ్వర్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో దేవాలయ నిర్మాణ నిర్వహకులు భరత్‌చారి, విఠల్‌చారి, పాల్గొన్నారు.

అందరికీ నెగెటివ్

పటాన్‌చెరు టౌన్: పటాన్‌చెరు ప్రభుత్వ ఆస్పత్రిలో కరోనా నిర్ధారణ పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం ఎనిమిది మందికి కోవిడ్ ర్యాపిడ్ టెస్టులు చేశారు. అందులో అందరికీ నెగెటివ్ వచ్చిందని నిర్వాహకుడు మనోహర్ తెలిపారు. అదేవిధంగా ఆర్టీపీసీఆర్ టెస్టులు చేయలేదన్నారు.

గురుపౌర్ణమి ఉత్సవాలకు తరలిరావాలి

హత్నూర(సంగారెడ్డి): మండల కేంద్రమైన హత్నూర మాధుర గ్రామ శివారులోని దత్తాచల క్షేత్రంలో గురుపౌర్ణమి ఉత్సవాలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. జూలై 1 నుంచి మూడో తేదీ వరకు గురుపౌర్ణమి సందర్భంగా దత్తాత్రేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాలకు ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు ఆనందభాస్కర్, హాజరుకానున్నట్టు సభాపతిశర్మ తెలిపారు.


నారాయణఖేడ్: ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న ముస్లింలు


కోహీర్: ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


సదాశివపేట: రాఘవేంద్రనగర్ కాలనీలో..

త్యాగాలకు ప్రతీక బక్రీద్

త్యాగాలకు, మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను జిల్లా వ్యాప్తంగా గురువారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాలు, మసీదుల్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ముస్లిం మతపెద్దలు బక్రీద్ పండుగ గొప్పతనాన్ని వివరించారు. ముస్లింలకు రాష్ట్ర చేనేత కార్పొరేషన్ చైర్మన్ చింతా ప్రభాకర్, సదాశివపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లోడి జయమ్మ, వైస్‌చైర్మన్ చింతా గోపాల్, వివిధ పార్టీల నాయకులు బక్రిద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.


పటాన్‌చెరు: ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


జిన్నారం: బొంతపల్లిలో..


పటాన్‌చెరు: ముస్లింలతో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సోదరుడు మధు


జహీరాబాద్: రాష్ట్ర మైనార్టీ కమిటీ సభ్యుడు తన్వీర్ అహ్మద్‌తో నాయకులు


న్యాల్‌కల్: రాష్ట్ర మైనార్టీ కమిటీ సభ్యుడు తన్వీర్ అహ్మద్‌తో నాయకులు


కల్హేర్: ముస్లింలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్‌ఐ ప్రశాంత్‌కుమార్


హత్నూరలో..

చెరకు బకాయిల చెల్లింపుల్లో జాప్యం చేయొద్దు

ఎంపీపీ గిరిధర్‌రెడ్డి

జహీరాబాద్: చెరకు రైతులకు ట్రైడెంట్ యాజమాన్యం చెల్లించాల్సి బకాయిల చెల్లింపుల్లో జాప్యం చేస్తే ఆందోళనలు చేపడతామని ఎంపీపీ గిరిధర్‌రెడ్డి హెచ్చరించారు. గురువారం ఎంపీపీ కార్యాలయంలోని కాంగ్రెస్ నాయకులు, రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రైడెంట్ యాజమాన్యం రైతులకు బకాయి పడిన రూ.12కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించి లౌకౌట్ ఎత్తేసి వారిని పనిలో చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. కర్మాగారం అమ్మకానికి పెడుతున్నారనే ప్రచారం జరుగుతోందని ఈ విషయంలో యాజమాన్యం రైతుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. సమావేశంలో జడ్పీటీసీ నాగిశెట్టి రాథోడ్, వైస్ ఎంపీపీ రాములు, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు నర్సింహారెడ్డి, కండెం నర్సింహులు, గుండ్‌రెడ్డి, ఇమాంపటేల్, భీమయ్య, నర్సింహులు, రాంచందర్, హర్షవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, మల్లారెడ్డి, సోమశేఖర్, జగన్ పాల్గొన్నారు.


కాంగ్రెస్ నాయకులు, రైతులతో సమావేశమైన ఎంపీపీ గిరిధర్‌రెడ్డి

'కేంద్ర ప్రభుత్వ పథకాలతో ప్రజలకు మేలు'


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

సదాశివపేట(సంగారెడ్డి): కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి దేశ్‌పాండే రాజేశ్వర్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని ప్రియదర్శిని స్పిన్నింగ్‌మిల్ కాలనీలో మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పోచారం రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు మాణిక్‌రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

నేడు మహాజన సంపర్క్ అభియాన్ సభ

ప్రధానమంత్రి నరేంద్రమోదీ 9 ఏళ్ల పాలనను పురస్కరించుకుని మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా శుక్రవారం సదాశివపేట పట్టణంలోని బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్‌లో బహిరంగసభ నిర్వహించనున్నట్టు బీజేపీ నియోజకవర్గ నాయకుడు శివరాజ్‌పాటిల్ తెలిపారు. గురువారం పట్టణంలోని బసవ సేవాసదన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు హుజురాబాద్ ఎమ్మెల్యే, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటెల రాజేందర్‌తో పాటు దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్ హాజరుకానున్నారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జగన్, చంద్రశేఖర్, సత్యనారాయణ, సారా కృష్ణ, శ్రీశైలం, జగన్, వెంకటేశం పాల్గొన్నారు.

సాయిచంద్‌కు ఘన నివాళి


నారాయణఖేడ్: నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్/పటాన్‌చెరుటౌన్:/వట్‌పల్లి/ జహీరాబాద్ టౌన్/కొండాపూర్: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్, ప్రజా గాయకుడు సాయిచంద్ మృతి బాధాకరమని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం సాయిచంద్ చిత్రపటాలకు బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజాసంఘాల నాయకులు నివాళులర్పించారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఎరుకల సంఘం నేతలకు సన్మానం**



జహీరాబాద్: ఎరుకుల సంఘం నూతన సంఘం ఏర్పాటైన సందర్భంగా కమిటీ సభ్యులను టీజేఎస్ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆశప్ప సన్మానించారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ మేరకు సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం సభ్యులు ఇతరులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు.

◆ **దాతల సాయంతో అర్చకుల ఇళ్ల నిర్మాణం**

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని పస్తాపూర్ మహీంద్ర కాలనీలో వేంకటేశ్వరస్వామి ఆలయ అర్చకుల కోసం దాతల ఆర్థికసాయంతో ఇళ్లను నిర్మించారు. ఈ సందర్భంగా గురువారం గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించి దాతలకు ఘనంగా సన్మానించారు. వెంకటేశ్వర ఆలయ సమీపంలో 5మంది అర్చకులకు ఇళ్లతో పాటు నూతన కార్యాలయాన్ని నిర్మించారు. దివంగత మాజీ ఎమ్మెల్యే నర్సింహరెడ్డి కుమారుడు వెంకటేశ్వర్‌రెడ్డి తనవంతుగా రూ.15లక్షలు అందజేయగా మిగతావారు తమకు తోచినంతగా సహాయం చేయడంతో అర్చకుల ఇళ్ల నిర్మాణం పనులు పూర్తయ్యాయి. కార్యక్రమంలో దాతలు నర్సింహరెడ్డి, అల్లాడి వీరేశం, సాయిరెడ్డి, విఠల్‌రెడ్డి, రామారావు, అలయ కమిటీ అధ్యక్షుడు నర్సింహరెడ్డి పాల్గొన్నారు.

◆ **గ్రంథాలయ ఏర్పాటుకు స్థలం పరిశీలన**



నారాయణఖేడ్: నియోజకవర్గంలోని నూతన మండల కేంద్రంగా ఏర్పాటైన నిజాంపేట్‌లో గ్రంథాలయాన్ని నిర్మించేందుకు జిల్లా గ్రంథాలయ సంస్థ నిర్ణయించింది. ఈ మేరకు గ్రాంథాలయానికి అవసరమైన స్థలాన్ని పరిశీలించేందుకు గురువారం గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మూడ రాంచందర్ సర్పంచ్ జగదీశ్వరాచారి, ఉపసర్పంచ్ రాంచందర్‌రావుతో కలిసి నిజాంపేట్‌లో అనువైన స్థలాలను పరిశీలించారు. గ్రంథాలయ సంస్థ తరఫున రీడింగ్ రూం ఏర్పాటు చేసేందుకు గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంలోని గదిని సైతం పరిశీలించారు.

◆ **భీమ్ ఆర్మీ నేతపై కాల్పులు హేయమైన చర్య**

కొండాపూర్(సంగారెడ్డి): ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని సహరాన్‌పురాలో భీమ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్ ఆజాద్‌పై కాల్పులు జరపడం హేయమైన చర్య అని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాణిక్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రజాస్వామ్యంపై ఖూనీ జరుగుతోందని ఆరోపించారు. చంద్రశేఖర్ అజాద్‌పై కాల్పులు జరిపిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

◆ **2న ఖేడ్‌లో హెల్మెట్ ర్యాలీ**

నారాయణఖేడ్: వచ్చే నెల 2వ తేదీన ఉదయం 7.30గంటలకు నారాయణఖేడ్ పట్టణంలోని రాజీవ్‌చౌక్ నుంచి మంగల్‌పేట్ వరకు సంగారెడ్డిలోని హోప్‌నీరో ఆస్పత్రి ఆధ్వర్యంలో హెల్మెట్ ర్యాలీ నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు హెల్మెట్ ర్యాలీకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను గురువారం పెద్దశంకరంపేట ఎంపీపీ జంగం శ్రీనివాస్, పేట, సిర్గాపూర్ మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు మురళీపంతులు, సంజీవరావుపాటిల్, ఆస్పత్రి ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు.

సర్వ మతాల సారాంశం ఒకటే

ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి


రామచంద్రాపురం: మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): సర్వ మతాల సారాంశం ఒకటేనని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. గురువారం భారతినగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్టియన్ కమ్యూనిటీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కుల, మత తేడా లేకుండా అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నియోజకవర్గంలో సొంత నిధులతో ఆలయాలు, మసీదులు, చర్చిల నిర్మాణానికి తనవంతు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్‌లు వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి, పుష్పనగేష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

జిన్నారం(పటాన్‌చెరు): బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని మంగంపేట గ్రామానికి చెందిన ఎస్ఎంఆర్ యువసేన కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరేందుకు ముందుకు వస్తున్నారన్నారు. పార్టీలో చేరిన ప్రతిఒక్కరికీ ప్రాధాన్యతను ఇస్తామని హామీనిచ్చారు. నియోజకవర్గంలోన్ని అన్ని గ్రామాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేవిధంగా దశలవారీగా నిధులు కేటాయిస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ప్రభాకర్, నాయకులు వెంకటేశంగౌడ్, నరేందర్, రాజేశ్, నాగరాజు, లక్ష్మణ్‌రావు, రవికుమార్ పాల్గొన్నారు.

శివాలయ నిర్మాణానికి స్థలం కేటాయించండి

జిన్నారం(పటాన్‌చెరు): జిన్నారంలో శివాలయం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం స్థానిక నాయకులు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డికి విన్నవించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ శివాలయం ఉన్న స్థలాన్ని హెచ్ఎండీఏ అధికారులు సర్వే చేశారని, ఈ స్థలాన్ని దేవాలయ నిర్మాణానికి కేటాయించేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేకు వివరించారు. ఈ విషయమై అధికారులతో మాట్లాడి దేవాలయ నిర్మాణానికి స్థలాన్ని కేటాయించేవిధంగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీనిచ్చారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశంగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవ, శ్రీనివాస్‌యాదవ్, ఆనంద్‌చారి, శ్రీధర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా సంస్కార విద్యార్చన వేడుకలు

సంగారెడ్డి అర్బన్: సంగారెడ్డి పట్టణంలోని భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో సంస్కార విద్యార్చన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ విద్యార్థుల చేత గణపతి, సరస్వతిదేవి పూజలను చేయించి అర్చకులచే హిందూ మత విశిష్టతను వివరించారు. అనంతరం అర్చకుల చేత విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేయించారు.


విద్యార్చన చేస్తున్న విద్యార్థులు

గ్రూప్-4 పరీక్షకు ప్రత్యేక బస్సులు

నారాయణఖేడ్: వచ్చే నెల 1వ తేదీన నిర్వహించనున్న గ్రూప్-4 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం నారాయణఖేడ్ నుంచి ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పించనున్నట్టు నారాయణఖేడ్ ఆర్టీసీ డీఎం మల్లేశయ్య, అసిస్టెంట్ మేనేజర్ ప్రవీణ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 1వ తేదీన తెల్లవారుజామున 4గంటల నుంచి జోగిపేట, సంగారెడ్డి, పటాన్‌చెరు, లింగంపల్లి మీదుగా జూబ్లీ బస్టాండ్ వరకు ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు. అదేవిధంగా ఉదయం 5గంటల నుంచి జహీరాబాద్‌కు ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. పూర్తి వివరాలకు హెల్ప్‌లైన్‌కు సంబంధించి 7382830796, 7382830800 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

జహీరాబాద్ టౌన్: గ్రూప్-4 పరీక్షలకు జహీరాబాద్ ఆర్టీసీ డిపో నుంచి ప్రత్యేక బస్సుల సౌకర్యం కల్పించనున్నట్టు మేనేజర్ రజనికృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ నుంచి లింగంపల్లి, సంగారెడ్డి సమీపంలోని ఎంఎస్ఆర్‌తో పాటు పట్టణ సమీపంలోని పస్తాపూర్, హోతి(కే) రంజోల్ సెంటర్లతో పాటు లింగంపల్లికి 4 బస్సులు, మిగతా సెంటర్లకు రెండు చొప్పున బస్సులను నడపనున్నట్లు పేర్కొన్నారు. జహీరాబాద్ పట్టణ సమీపంలోని పరీక్ష కేంద్రాలకు ఉదయం 7 గంటలకు మొదటి బస్సు, 8.30 గంటలకు రెండో బస్సు బయలుదేరుతుందన్నారు. లింగంపల్లికి ఉదయం 4.30, 5, 5.30, 6గంటలకు ఒక్కో బస్సు చొప్పున 4 బస్సులు నడుస్తాయని తెలిపారు. ఎంఎస్ఆర్ కళాశాలకు ఉదయం 5.30 మొదటి బస్సు, 6 గంటలకు రెండో బస్సు బయలుదేరుతుందన్నారు.

కొనసాగుతున్న పోలీస్ పికెటింగ్

కల్హేర్(నారాయణఖేడ్): మండల పరిధిలోని మహదేవుపల్లిలో పోలీసు పికెటింగ్ కొనసాగుతోంది. ఇటీవల గ్రామ సర్పంచ్ నాగధర పాపయ్య అనుమానస్పదంగా మృతి చెందిన విషయం విధితమే. దీంతో అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకు పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. కల్హేర్ ఎస్ఐ ప్రశాంత్‌కుమార్ గురువారం మహదేవుపల్లి గ్రామాన్ని సందర్శించారు.


ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి


జహీరాబాద్ టౌన్: తొలి ఏకాదశి పూజలో మహిళలు

అభిషేకాలు... అర్చనలు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వరస్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో తొలి ఏకదాశి సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి అలయంలో స్వామివారికి 108రకాల సుగంధ ద్రవ్యాలతో అభిషేకం, తామర పుష్పాలతో ప్రత్యేక పూజలు చేశారు.

రాయికోడ్(అందోల్): మండల కేంద్రంలోని వీరభద్రేశ్వర, పాండురంగ దేవాలయాలతో పాటు హుల్గేర, కుసునూర్ గ్రామాల్లోని శివాలయాల్లో తొలి ఏకాదశిని పరస్కరించుకుని భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నిష్ఠతో ఉపవాస దీక్షలు చేపట్టి ఆలయాల్లోని దేవతామూర్తులను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

న్యాల్‌కల్(జహీరాబాద్): మండల పరిధిలోని ప్రధాన ఆలయాల్లో భక్తుల సందడి నెలకొంది. తొలి ఏకాదశిని పురస్కరించుకొని గురువారం సిద్ధివినాయక, పాండురంగ-రుక్మిణీ, రామలింగేశ్వర ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జహీరాబాద్ టౌన్: తొలి ఏకాదశి సందర్భంగా పట్టణంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లక్ష తులసి దళాలతో అర్చన

జిన్నారం(పటాన్‌చెరు): గుమ్మడిదల గ్రామంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో లక్ష తులసి దళాలతో భక్తులు సామూహిక అర్చనలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.


జిన్నారం: అర్చన చేస్తున్న భక్తులు